RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి , సంపుటి :02, సంచిక : 74 ఎడిటర్ : ఎడిటర్ : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు : 12, ఆదివారం, 06 , జులై -2025, వెల : 5/-

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



హైదరాబాద్,జూలై5 : ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని

మిగతా 2లో..

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై5 : చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నా యి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా

మిగతా 2లో..

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం



- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్





సిమ్లా,జూలై5 : హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే



- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చ్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్

హైదరాబాద్,జూలై5 : వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం..

మిగతా 2లో..

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



హైదరాబాద్,జూలై5 : భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు.హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర

మిగతా 2లో..

## రాజాసింగ్‌ను వదిలించుకునేందకు సిద్ధం

- ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన
- త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

హైదరాబాద్,జూలై5 : పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదనుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు- తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు- సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు- తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు- చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు- అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి.

## భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

- స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం
- ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు
- నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ
- ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ
- కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు
- చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం

2లో..



# భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

## పరాయి మగాడి మోజులు హత్యలు

## బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి

హైదరాబాద్,జూలై5 : ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

# టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

## 24మంది మృతి ..30మంది బాలికల గల్లంతు

న్యూయార్క్,జూలై5 : అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

## స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

యాదగరిగుట్ట,జూలై5 : తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహ అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయం లోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

# పనివేళలను సవరించిన ప్రభుత్వం

హైదరాబాద్,జూలై5 : వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# నీటికుంటలో పడి అక్కాతమ్ముళ్ల మృతి

అదిలాబాద్,జూలై5 :ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్ సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- వెల్లడించారు.

# మునగ సాగుతో రైతు ఆర్థిక బాసట

## ఉపాధి హామీలో పంట సాగుకు సహాయం

## రెండు వరుసల్లో మునగ పంట పెంపకానికి శ్రీకారం

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జూలై5 : ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం నందిగామ మండలం, సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు. ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుంద న్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనిద్వారా ఎలాంటి పెట్టు-బడి లేకుండా రూ. 2.60 లక్షల నుంచి రూ. మూడు లక్షల వరకు ఆదాయం పొందొచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో/???పాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించవ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. డ్వామా పీడీ ఎ.రాము, ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి పాల్గొన్నారు.

# చదువుకుంటామన్న చిన్నారులకు అండ

## నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ

అమరావతి,జూలై5 : చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో..మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

- శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు
- వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన

**2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం**

- పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ
- జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్




విజయవాడ,జూలై5 : ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు- చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు- కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు.అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు- వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు- తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు- తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

(మొదటి పేజీ తరువాయి)..

సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)..

పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

(మొదటి పేజీ తరువాయి)..




మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

## ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ

## కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు

## చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం



అమరావతి,జూలై5 : రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళు న్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ- సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ- గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ- ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపగా.. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ- ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ- పర్మిషన్ ఇచ్చింది. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసింది. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. అయితే, సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి ఆమోదం లభించింది. మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదంఅమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం ఇచ్చింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసిన రావినూతల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**● రావినూతల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వినతి**



రాథోడ్ , బోనకల్ , నేటి శుభోదయ...జులై 05 : మండల పరిధిలోని రావినూతల గ్రామ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మం త్రి మల్లు భట్టి విక్రమార్కను రావినూతల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా వారు రావినూతల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.సిసి రోడ్లు మరియు బడి తండా దుద్దుకూరి ముత్యాలమ్మ గుడి వరకు బీటి రోడ్డు.. గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే లింకురోడ్లు వాటి పై వినతిపత్రం అందించారు,గ్రామంలో పలు సమస్యలను రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారా యణ ఆద్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు,దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క స్పందిస్తూ గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి,జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ జానీ పాషా, బోనకల్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే,ఇందిరమ్మ కమిటీ మెంబర్ బంధం సైదులు, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలి

**ఆర్టీసీ కార్మిక సంఘాలకు సిఐటియు మద్దతు**



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం, ఆర్టీసీల రక్షణ అలాగే విద్యుత్ బస్సుల విధానములో మార్పు కోసం జులై 9 న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు కార్మికులకు అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు నిచ్చింది.శనివారం రోజున డిపో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆర్టీసీ రాజేంద్రనగర్ డిపోలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భ ంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం అమలులోనికి తేవాలని చూస్తుంది. నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తారని, ఇప్పుడు చట్టాల రక్షణ ఉంది కాబట్టి అనేక సమస్యలను వెలుగులోకి తీయగలుగుతున్నామని అన్నారు. కోడు అమలులోనికి వస్తే సంఘం పెట్టుకునే హక్కు బేర సారాల హక్కు, సమ్మె హక్కు వంటివి ఉండవన్నారు. పనిగంటల పెంపు మరియు పిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ అప్రెంటిస్ ల పేరుతో నియామకాలు చేస్తార అన్నారు. పర్మనెంట్ ఉద్యోగాలు ఉండవని అన్నారు. విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేసి విద్యుత్ బస్సుల సేకరణ మరియు నిర్వహణ మరియు ఆపరేషన్లు ఆర్టీసీలే చూసేలా సబ్సిడీ మొత్తం ఆర్టీసీలకు ఇచ్చే విధంగా మార్పు చేయాలని అన్నారు. ఈ సమస్యలన్నీ కేంద్ర ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉన్నాయి. ఈ విధానాలు మార్పు జరగాలంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఆర్టీసీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎంయు నాయకులు ఎండి జాన్ మహమ్మద్, ఎండీ రావూఫ్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ, ఐ ఎన్ టి యు సి నాయకులు బి నారాయణ కార్మికులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదానం

**పాల్గొన్న దారపనేని, వడ్లమూడి**



నేటిశుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి (నాయకుడి గుడి) దేవస్థా నంలో శనివారం శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు విఠల కుమారస్వామి సారధ్యంలో దారపనేని చంద్రశేఖర్, వడ్లమూడి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కా కోల్లు అంకయ్య, కాకోల్లు సాయిబాబు, రమణయ్య అం డ్ బ్రదర్స్, గొడుగులూరి అంకయ్య (బొట్టు) గోపీచంద్, మాలకొండ రాయుడు, అండ్ బ్రదర్స్ అండ్ సన్స్, మన్నం వెంకటస్వామి, కాకర్ల మహేశ్వర రావు, దారపనేని రాజేంద్రప్రసాద్, యరశింగురాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వడ్లమూరి వారి కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు, కాకర్ల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో అన్నదానంలో పాల్గొని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులైనారు.

# భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగంనేతల నియామకం



మణికొండ ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) భారత రాష్ట సమితి (బి ఆర్ ఎస్)పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు నియామకాలు జరిగా యి. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖేష్ ఎన్నిక య్యారు. రాజేంద్రనగర్ అధ్యక్షుడు గౌతమ్, మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, బి.ఆర్.ఎస్ స్థానిక పార్టీ నాయకులు కలసి కట్టుగా మణికొండ విద్యార్థి విభాగం (బి.ఆర్.ఎస్.వీ) కమిటీని నియమించడం దరిమిలా అందులో భాగంగా మణికొండ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా వీరమల్ల అజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగం శశాంక్, ప్రధాన కార్యదర్శిగా గుట్టమీది సాయితేజ, ఉపాధ్యక్షునిగా డి.ఆదర్శ్, కార్యదర్శిగా కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ధనరాజ్ మరియు కార్యవర్గ సభ్యులుగా శ్రీకర్, అరుణ్, అనిల్, గణేష్, సంతోష్, మనోజ్ లకు నియామక పత్రాలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... బిఆర్ఎస్ వి నిబలోపేతం చేసి పార్టీ పటిష్టపరచడమే తమ లక్ష్యం గా పనిచేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో భారత రాష్ట్ర సమితి పార్టీని రాజేంద్రనగర్లో అధికారంలోకి తేవడమే తమ లక్ష్యంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తమకు కట్టబెట్టిన పదవులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, సీనియర్ నాయకులు అందే లక్ష్మణ్ రావు, ఇతర నేతలు పాల్గొన్నారు.


# యువత రాజకీయాల్లో రాణించాలి



**ఆమనగల్లు,జులై 05(నేటి శుభోదయ):** చట్టసభల్లో బలమైన చర్చలు జరగాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్,ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కృష్ణ నాయక్ ఆకాం క్షించారు.శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అబ్దుల్ అలీమ్ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా కేక్ కట్ చేసి అలీమ్ కు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జగన్,కృష్ణ నాయక్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పాత తరం అంతరించిపోయిందనీ,మారుతున్న రాజకీయ పరిస్థితు ల్లో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్,సోషల్ మీడియా కన్వీనర్ దేవరశెట్టి మహేష్,శేఖర్ గౌడ్,గౌస్,శ్రీను,కుమార్ గౌడ్,సురేష్ నాయక్,అంజత్ తదితరులు ఉన్నారు.

# ఎయిమ్స్‌లో ర్యాగింగ్ కలకలంపై స్పందించిన ఆసుపత్రి వర్గాలు

**● 13 మందిని ఈ ర్యాగింగ్ వివాదంపై సస్పెండ్. ఎంతటి వారు ఉన్న చర్యలకు సిద్ధం**



మంగళగిరి జూలై 5 మంగళగిరి నగరంలోని అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్ లోని మెడికల్ కళాశాలలో జరిగిన ర్యాగింగ్ ఘటన వివాదంపై ఎయిమ్స్ ప్రతినిధులు మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు. ర్యాగింగ్ వివాదంపై వివరణ కోరుతూ విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎయిమ్స్ మీడియా స్పోక్స్ పర్సన్ డాక్టర్ వంశీకృష్ణ మీడియాకు వివరాలను వెల్లడించారు. గత నెల 22వ తేదీన ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సర చదువుతున్న తిరుపతికి చెందిన విద్యార్థి హాస్టల్లో ఉంటున్న క్రమంలో అదే రూమ్ లో ఉన్న సీనియర్లు తనపై ర్యాగింగ్ కు పాల్పడగా ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని, ఈ నేపథ్యంలో విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంటీ ర్యాగింగ్ కమిటీ పూర్తిగా విచారించి ర్యాగింగ్ కు పాల్పడిన 13 మంది విద్యార్థులపై యాజమాన్యం చర్యలు తీసుకుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ ఘటనపై గత నెల 24వ తేదీన 15 మందిని సస్పెండ్ చేసినట్లుగా తెలిపారు. ఆ తర్వాత పూర్తి విచారణ తర్వాత 13 మందిని మాత్రమే సస్పెండ్ చేశామని తెలిపారు. ఈ ఘటనలో ఎంతటి వారు ఉన్నా వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందని వంశీ తెలిపారు. ఒకింత ఆగ్రహం, అసహ నంతో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు



నేటిశుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) నెల్లూరు జిల్లా వరికుంటపాడు (వైకుంటపురం) వద్ద వేంచేసి ఉన్న శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పువ్వాడి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనుభూతి ఈ ఆలయంలో కలిగిందని అన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దారపనేని ప్రత్యేక పూజలు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/పామూరు) నెల్లూరు జిల్లా వరికుంటపాడు (వైకుంటపురం) వద్ద వేంచేసి ఉన్న శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం జరిగిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనుభూతి ఈ ఆలయంలో కలిగిందని అన్నారు.

# పూరి జగన్నాథ్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని పూరి జగన్నాథ్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో అన్న దానం కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ పూరిజ గన్నాథ్స్వామి వారి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయు రారో గ్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడె ంట్ అడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, జగన్నాథ్ ఉత్సవ కమిటీ మండలి సభ్యులు రాంబాయ్, సుశీల్ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక ఒరిస్సా ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు





**ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



మణికొండ ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేశారు. శివనగర్ కమ్యూనిటీ హాల్: వార్డు నెం. 18 లో 42.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శివ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం. ఆల్కా పూర్ లోని పార్క్-1:వార్డు నెం. 9 లో 100.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పార్క్-1ని సందర్శించారు. అలాగే స్పెక్ట్రమ్ విల్లాస్ వద్ద బాక్స్ కల్వర్ట్, వార్డు నెం. 7 లో 75.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బాక్స్ కల్వర్ట్ ప్రారంభోత్సవం, వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్డు వార్డు నెం. 4 లో 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, అలిజాపూర్ రోడ్డులో సెంట్రల్ మీడి యన్ వార్డు నెం.6లో 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సెంట్రల్ మీడియన్‌కు శంకుస్థాపన చేసారు. తిరుమల హిల్స్ పార్క్, వార్డు నెం. 17 లో 60.00 లక్షల రూపా య ల అంచనా వ్యయంతో నిర్మించిన తిరుమల హిల్స్ పార్క్ ప్రారంభోత్సవం.శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ వార్డు నెం. 14 లో 125.00 లక్షల రూపా యల అంచనా వ్యయంతో నిర్మించిన శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, శివరేజ్ బోర్డు కార్యాలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ వార్డు నెం. 13 లో 275.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు.మొత్తం 7,77.00 లక్షల రూపాయల విలు వైన ఈ అభివృద్ధి పనులతో మణికొండ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్ర మాలకు, స్థానిక నాయకులు అధికారులు ఉన్నారు.

# హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం







గండిపేట ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపులటన్ మరియు రౌండ్ టేబుల్ సంస్థ వారు నిర్మించిన నూతన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఇ కార్యక్రమములో ముఖ్య అతిథులు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ప్రతినిధులు బ్రెయిన్ ఎఅక్స్ అలాగే రౌండ్ టేబుల్ ప్రతినిధులు లినిర్మల్ గారితో కలిసి పాల్గొన్న కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారికిపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంలో మా జీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి, పుష్ప శ్రీనివాస్ రెడ్డి, గండిపేట మండల ఎంఈ ఓ విజయ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కవిత, స్కూల్ హెడ్ మాస్టర్ సైది రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధిధులు హైదర్షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ఇంతకు ముందు నిర్మించిన తరగతి గదులు కూడా సందర్శించడం జరిగింది.

# రైతుల పంట పొలాలకు రహదారి సౌకర్యం కల్పించాలి



- రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు వద్ద రైతులు నిరసన
- హైవే నిర్మాణం కోసం భూములు బలవంతం గా తీసుకుని ప్రభుత్వం
- రైతుల పంటపొలాలు కు దారి, కాలువలు సౌకర్యం బంద్ చేస్తే ప్రతిఘటన తప్పదు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

వైరా, నేటిశుభోదయ :కోటి రూపాయలు విలువైన సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం , రైతులు పంట పొలాల కు దారులు లేకుండా ,పంట కాలువలు లేకు ండా అడ్డ గోడలు నిర్మాణం చేపట్టడం తగదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం గండగలపాడు రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి ప్రక్కన నుంచి తమ పంట పొలాల్లో కి రహదారి సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేస్తూ హైవే వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ భూ సేకరణ సందర్భంగా రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా అండర్ పాస్ లు, కాలువలు పై బ్రిడ్జి లు, డొంక రోడ్డు, పంట కాలువలు ధ్వంసం చేయకుండా అని జాగ్రత్తలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు అని గుర్తు చేశారు, రైతులు నుంచి ఒకొక్క ఎకరం కోట్ల రూపాయలు విలువ చేసే సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం రైతులు పంట పొలాల్లో కి సర్వీస్ రోడ్డు లేకుండా చేయడం వల్ల వందల ఎకరాల సాగు భూములు పడవు ఉండే అవకాశం ఉంటుంది అన్నారు, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో రెండు వైపులా రైతుల భూములు విభజన జరిగిందని ఒకవైపు దారి పూర్తిగా మూసుకో పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అందుకే సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, గ్రామ అధ్యక్షు లు పుచ్చకాయల రామయ్య కార్యదర్శి కామినేని రవి, బాధిత రైతులు చిత్తూరు మురళి, బొల్లెపోగు శ్రీను,ఇమ్మడి వీరభద్రం, మచ్చా సత్యం, మచ్చా మణి, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధా కర్,గుంటుపల్లి మాధవరావు గుంటుపల్లి అప్పా రావు, గోరంట్ల వెంకటేశ్వరావు, పల్లె బోయిన కృష్ణ బెజవాడ సంగయ్య, ఉపేందర్ ,నరేష్, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్ రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



వైరా, నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ రెండో వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు నిరుపేదలు నిరసన చేపట్టారు సందర్భంగా ఇండ్లులేనినిరుపేదలుమాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ రెండో వార్డులో గత రెండు దశాబ్దాలుగా ఇండ్లు లేకతీవ్రఇబ్బందులుగురవు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు పూరి పాకలు రేకుల షెడ్లలోనే నివసిస్తూ ఇబ్బందులు గురవు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసిన ఇండ్లు ఉన్న అనర్హులకి ఇండ్లు మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు మొదటి లిస్టులో తమ పేర్లు ప్రకటించి పట్టాలు ఇచ్చే సమయానికి తమ పేర్లు తొలగించారని ఆవే దన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో బత్తుల వెంకటేశ్వర్లు మంజుల వెంకట రమణ బి రజిని అశ్విని ఉష మల్లేశ్వరి పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థులను సన్మానించిన వైరా పోలీసులు



- విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు : ఎస్సై పీ.రామారావు

వైరా, నేటిశుభోదయ :వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన రెబ్బవరం గ్రామానికి చెందిన విద్యార్థులు జే మాధవి, షేక్ జమీనా బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధిం చడం జరిగింది. బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు సీటు సంపాదించిన విషయాన్ని తెలుసుకున్న వైరా ఎస్సై పి రామారావు పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వైరా పోలీస్ స్టేషన్ లో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన జై మాధవి, షేక్ జమినా లను శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు పదో తరగతిలో సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం అంటే వారిలో ఉన్న విద్య నైపుణ్యత వారిని ఆ స్థాయికి తీసుకెళ్లింది అన్నారు .ప్రతి విద్యార్థి కూడా ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్య త్తుకు పునాది వేసుకోవాలని ఆయన అన్నారు .అదేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఎస్సై రామారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు వరప్రసాద్ సూర్య ప్రకాష్ కిరణ్ పలువురు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్‌కు వినతి



జల్ పల్లి ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) జల్ పల్లి మున్సిపాలిటీలోని 20వ వార్డు సబితా ఇంద్రారెడ్డి కాలనీలో గత ఐదు సంవత్సరాలుగా రోడ్లు, బాగోలేక డ్రైనేజీలు, స్తంభాలు, వీధిలైట్లు, లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడు వస్తున్న వర్షాలు వల్ల ఉన్న మట్టి రోడ్డు కూడా విపరీతంగా గుంతలు అవడం వలన వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందని స్థానిక బిజెపి నేతలు స్థానికులతో కలసి కమిషనర్ తో కలసి వినతిపత్రం అందజేశారు. కావున దగ్గరలో బోనాల పండుగ వస్తుందని ఆడపడుచులు బోనాలతో ముత్యాలమ్మ దేవస్థానానికి వస్తారని సబితా ఇంద్రారెడ్డి కాలనీ రోడ్డు సమస్య పరిష్కరించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ కు కలిసి మాట్లాడారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి అధ్యక్షులు టి,మనోజ్ కుమార్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ హరికృష్ణ, బీజేవైఎం యువ నాయ కులు వీరబత్తిని రాజేందర్, బిజెపి నాయకులు వడ్ల ప్రభాకర్ చారి, కాలనీ వాసులు వెంకటేష్, పరమేష్, శ్రీనివాస్, కృష్ణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు







- ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి
- డిజిటల్ పాఠశాలగా మంథని జెడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి
- ఏఐ టూల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి
- రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని, జూలై-05 ( నేటిశుభోదయ): ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వ హించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటి ఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకు స్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మా ట్లాడుతూ....విద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యా యుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తీ చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నేర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నా రు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని



మంత్రి సూచించారు.ఏఐటూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశా లలో విద్యా ర్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవ సరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుం టామన్నారు.మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దా లని మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతు న్న సాంకేతికతను ఉపయో గించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఆర్.డి. ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ ఒక మార్పు అభివృద్ధికి మలుపు




బండ్లగూడ ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా 100 రోజుల ప్రణా ళికలో కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశ ముల మేరకు 100 రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6.30 నిమి షాలకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 8వ డివిజన్ లోని భవాని నగర్ కాలనీ లో తడి చెత్త పొడి చెత్త అలా గే హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు కమీషనర్, బి. శరత్ చంద్ర అవగాహన కల్పించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ. యాదయ్య, ఏ.ఈ ఈ, వి. రాజ్ కుమార్ , ఐ/సి ఎస్.ఐ జీ. వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ గీత, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పూరి జగన్నాథ్ పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూజలు





రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై5(నేటి శుభోదయ) పూరి జగన్నాథ్ రథయాత్రలో భాగంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పూరి జగన్నాథ్ రథయాత్రను పురస్క రించుకొని ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ్ తో కలిసి పాల్గొనారు. దేవాలయ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వ హించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఎమ్మెల్యే ప్రకాష్ ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రథయాత్రలో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు. రథయాత్ర సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సైతం ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# నేషనల్ పార్క్ ఏరియాలో ఎన్కౌంటర్



- ఇద్దరు మావోయిస్టులు మృతి
- ఆయుధం స్వాధీనం
- కొనసాగుతున్న ఆపరేషన్

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ: చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్ నేషనల్ పార్క్ ప్రాంతంలో సుకుమా, దంతివాడ, బీజాపూర్‌ల నుండి డిఆర్ జి,స్పెషల్ పోలీస్, బృందాలు శుక్ర వారం నుండి కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. శనివారం కూడా ఎదురు కాల్పులు జరిగా యి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెం దారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారని సమాచారం మేరకు భద్రతా ళాల సంయుక్త బృందాన్ని గాలింపు చర్యలు చేపట్టాలని బస్తర్ డిఐ జి సుందర్ రాజ్ పి పంపినట్లు తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో మావోయిస్టులకు డిఆర్జి సిఆర్పిఎఫ్ సుకుమా పోలీసులకు అడపాతడబా కాల్పులు జరి గాయి. ఈ కాల్పుల తర్వాత ఆ ప్రాంతాన్ని పరిశీలిం చగా యూనిఫారంలో ఉన్న ఒక మగ మావోయిస్టు( పెద్ద క్యాడర్ కు చెందిన వాడు) మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని ఐజి తెలిపారు. అతని వద్ద ఉన్న ఆయుధం, కి ట్ బ్యాగు స్వాధీనం చేసుకున్నమని, మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవాల్సి ఉందని, ఇంకా ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి సమాచారాన్ని తర్వాత అందిస్తామని తెలిపారు. వర్షాన్ని లెక్కచేయకుండా భద్రతా దళాలు అడవుల్లో నిరంతరం గాలింపు చర్యలు చేపడుతున్నారు. మావోయిస్టుల నిర్మూలనకు 2026 మార్చ్ 31 తేదీకి మొత్తం భారతదేశంలో మావోయిస్ట్ లు లేకుండా చేయాలని, కేంద్ర మంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వం పట్టుదల తో ఈ ఆపరేషన్లు చేపడుతున్నట్లు తెలుస్తోంది. 2026 మార్చి 31 అనంతరం కూడా గాలింపు చర్యలు జరుగుతూనే ఉంటాయని సుందర్ రాజ్ తెలిపారు.

# రూ అయిదు వేలకే రేషన్ కార్డులు



- కేంద్రంగా అర్బన్ తహశీల్దార్ కార్యాలయం
- మరోవైపు డి సి ఓ కార్యాలయం నుంచి కూడా బేరాసారాలు

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లాలో కూడా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించి అప్పటినుంచి నేటి వర కు రేషన్ కార్డు ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలు చేస్తోంది. అయితే కొందరు రెవెన్యూ శాఖ పరిధిలో పని చేస్తున్న ఆర్ ఐ తో పాటు క్రింది స్థాయి సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం గత పది సంవత్సరాలు రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులకు పడుతున్న అనేక కుటుంబాలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లో అయినా వస్తుందేమో అని ఆశతో ఉన్నవారి అవసరాన్ని అసరా చేసుకుని ఆ శాఖ అధికారులే కార్డుకు అయిదు వేల రూపాయలు తీసుకుని కార్డు ఇస్తున్న సందర్భం చోటు చేసుకున్నాయి. అవసరాన్ని అదునుగా తీసుకొని చేయి తడిపితే కాని ఏ పని కాని పరిస్థితులు ఉన్నాయి. మీ సేవ కార్యాలయం నిర్వాహకులతో కలిసి ఖమ్మం డిస్టిక్ సివిల్ సప్లై కార్యాలయంలో (డిసిఒ) లో ఉన్న ఒక వ్యక్తి చేతివాటం చూపిస్తున్నప్పటికీ కూడా అలాంటి చర్యలు తీసుకొని జిల్లా స్థాయి అధికారులు. ఆ ప్రబుద్ధుని పుణ్యమా అంటూ ఖమ్మం అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ ఐ లాంటి వ్యక్తులు కొంత మంది ప్రవేటు వ్యక్తులను పెట్టుకొని ఈ తతంగం కొనసాగుతున్న పట్టించుకోనే నాథుడే కరువైందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ప్రత్యక్షంగా దొరికిన సందర్భం ఉన్న ఎలాంటి భయం లేకుండా ఈ తంతు కొనసాగుతోంది. ఖమ్మం నగరంలో అనేక డివిజన్లలో రేషన్ కార్డుల దందా జోరుగా సాగుతోంది. నీకు కొంత , నాకు కొంత అంటూ ఈ తతంగం కొనసాగుతున్న అనిశ్చితి ఏర్పడింది. ఇంతా జరుగుతున్నా అయినప్పటికీ కూడా నేటి వరకు వీటిపై రెవెన్యూ అధికారులు సమీక్షలు నిర్వహించకపోవడం వలన ఆ ప్రబుద్ధిని చేతివాటం పై ఏమైనా ప్రభుత్వ అధికారులకు ప్రమేయం ఏమైనా ఉన్నదా అనే అనుమానం కలగమానదు. ఖమ్మం జిల్లా లోని వేలాది అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్న కూడా చేతివాటం చూపించినటువంటి వారికి మాత్రమే కొత్త రేషన్ కార్డులను తక్షణమే జారీ చేసినట్లు స్థానికులు అంటున్నారు. మీ సేవా సెంటర్ల ద్వారా ఒక్కొక్కరికి ఐదు నుంచి పదివేల వరకు వసూలు చేస్తున్నట్లు ఖమ్మం అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న వ్యక్తి అదేవిధంగా మరియొక వ్యక్తి పైన అనేక అనుమానాలు వెల్లు వెత్తుతున్నాయి.ఈ విషయంలో స్థానికంగా ఉన్న పలువురు ప్రముఖులు, పైరవీ కారులు ఉన్నారనే విషయం తెలిసిందే. అనేక మార్లు డిసిఓకు తెలియజేయగా ఏమాత్రం కూడా ఫలితం లేకుండా పోయింది అని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు రాజీనామా



నేలకొండపల్లి, నేటి శుభోదయ : నేలకొండపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దండా సత్యనారాయణ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన దండా సత్యనారాయణ శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... పార్టీలో గత 50 ఏళ్లగా పని చేస్తున్నాని పేర్కొన్నారు. పదేళ్లు పాటు అధికారంలో లేకున్నా పార్టీ కోసం కార్యకర్త గా పని చేసినట్లు పేర్కోన్నారు. కానీ గ్రామంలో కొంత మంది స్వార్థం కోసం పార్టీ ఆదేశాలను పక్కన పెట్టి... ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా గ్రామానికి సంబంధం లేని వారు మరింత ఆజ్యం పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డుల మంజూరు విషయంలో ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. కావునా మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా ను జిల్లాచేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డుల మంజూరు విషయంలో ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. కావునా మనస్థాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కు పంపించినట్లు తెలిపారు.

# కెఎల్ యులో 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



తాడేపల్లి ప్రజారక్ష జూలై 5
కెఎల్ యూనివర్శిటీలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. 2001-2005 సంవత్సర కాలంలో చదువుకున్న చదువుకున్న విద్యార్థులంతా సరిగ్గా 20 ఏళ్ల తరువాత తమ స్నేహితులను కలుసుకుని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. కెఎల్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య అద్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ చదివుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిగమించి, తిరిగి ఇక్కడ కలుసుకునేలా చేసిన కెఎల్ యూనివర్శిటీకి వారు ధన్యవాదాలు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ ఇడి ప్రిన్సి పల్ డాక్టర్ కృష్ణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య , కో కన్వనర్ కె.సోని లు పూర్వవిద్యార్థు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ తమ ముందు విద్యార్థి స్థాయి నుండి భవిష్యత్తులో స్థిరపడి, జీవితంలో ఎంతో ఎత్తుకి ఎదిగిన తమ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో దానికి అనుగుణంగా కెఎల్ యూనివర్శిటీ కూడా దిన దినాభివృద్ధి చెందిందనిపూర్వ విద్యార్థులు గొప్పగా చెప్పుకున్నారు. యూనివర్శిటీ ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే విద్యార్థులు కెఎల్ యూనివర్శిటిలో పచ్చదనం, పరిశుభ్రత, ఆధునిక కట్టడాలు చూసి ఒకింత విస్మయానికి గురయ్యారు. తాము చదువుకున్న రోజులకి, ఇప్పటికి జరిగిన కెఎల్ యు అభివృద్ధిని చూసి కొనియాడారు. కెఎల్ యులో ప్రతీ ఏడాది పాసవుతున్న విద్యార్థులకు కూడా అవసరమైన సమయాలలో సహకారం అందించాలని పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీకావ్య కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఈసిఈ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుమన్, కన్వీనర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య , కో కన్వనర్లు కె.సోని, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కనిగిరి నియోజకవర్గ మాజీ తెలుగు యువత అధ్యక్షులు మెడబలిమి జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు మిత్రులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు**



నేటిశుభోదయ(ఏపీబ్యూరోచంద్ర)(కనిగిరి/పామూరు) :కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అత్యంత సన్నిహితులు మాజీ కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ ముక్కు కవిత గోశాల చైర్మన్ మెడబలిమి వెంకట్రావు జన్మదినం సందర్భంగా శనివారం డాక్టర్ ముక్కు కవిత గోశాలలో మెడబలిమి అభిమానుల సమక్షం లో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఆయన అభిమా నులు మిత్రులు గజమాలతో మెడబలిమి దంపతులను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలు చింతలపాలెం పంచాయతీ ఐ టి డి పి కోఆర్డినేటర్ మెడబలిమి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మెడ బలిమి వెంకట్రావు నిబద్ధతతో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని పార్టీ కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి వెంకటరావు అని ఆయన మిత్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడ బలిమి ఈశ్వరరావు, కోటపాటి కోటపాటి వినోద్ చౌదరి, పత్తిపాటి ముఖేష్ చౌదరి, ఇరిగినేని లక్ష్మణ్ చౌదరి, ఆంధ్ర మాలకొండయ్య, గంధం అభిషేక్,మేడబలిమి నవీన్, నూక తోటి జాన్ ,నూక తోటి బాల నారా యణ, గంధ బాలు, బోయల్ల సంతోష్,గుండాబత్తిని శివ ,అక్కి దాసరి బాలకృష్ణ, కర్లపూడి రవి మరియు మెడబలిమి చందన. మేడబలిమి సాయి ప్రతాప్సింహారెడ్డి భూమి తదితరులు పాల్గొన్నారు.

గోశాల నిర్వహించడంతో జన్మ ధన్యమైంది:మెడ బలి వెంకట్రావు

డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీర్వాదంతో ముక్కు కవిత పేరుతో గోశాలను నిర్వహిస్తు న్నట్లు మెడ బలిమి తెలిపారు. గోవుల సంరక్షణ తో తమ కుటుంబసభ్యులజన్మధన్యమైందని ఆయన అన్నారు.

# డాక్టర్ ఉగ్ర పాలనలో మోపాడు రిజర్వాయర్‌కి మహర్దశ

**చైర్మన్ చుంచు కొండయ్య (మోపాడు రిజర్వాయర్ చైర్మన్)**



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు) : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సూచనలతో మోపాడు రిజర్వాయర్ అభివృద్ధికి పనులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కంబాలదిన్నె లోని రాగి చెట్టు కాలువ అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయి. శనివారం మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, మోపాడు రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు.

# సంక్షేమం అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిది







- ఇష్టంవచ్చినట్లుమాట్లాడితే!మీ చరిత్రవిప్పుతాం...
- తెలుగుయువత రాష్ట్రనాయకులు బొర్రా నరేశ్ కుమార్...
- జడ్పీటి.సి.వాళ్ళ రంగారెడ్డి...

వి.ఆర్.పురం,జులై5(నేటి శుభోదయ ప్రతినిధి) అభివృద్ధి,సంక్షేమం, గురించిమాట్లాడే అర్హత మాజీ శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,లేదని తెలుగు యువత రాష్ట్రనాయకులు,బొర్రా నరేష్ కుమార్,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,తీవ్రంగా విమర్శలు చేశారు.శనివారంరేఖపల్లిలోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు,అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ,ఐదేళ్లు అవినీతి తప్పఅభివృద్ధి ఎక్కడ చేశారోచెప్పాలని డిమాండ్ చేశారు. కళ్ళుమూసుకొని రోడ్లపై తిరుగుతున్నారో ఆదిమీకే తెలవాలని ఎద్దేవా చేశారు.డీఎస్సీ ద్వారా16 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశంపార్టీనేనని వారుగుర్తుచేశారు.ఇచ్చినమాట ప్రకారం పెన్షన్లు పెంచి 4000/రూపాయలుపంపిణీ చేశారనివారు చెప్పారు.తల్లికి వందనం పథకం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని,వారన్నారు. అసలు ప్రశ్నించే అర్హత మీకెక్కడిదని వారు ఆరోపించారు.రహదారులు అభివృద్ధి చేశాం. వైద్యసేవలు విస్తృతపరిచాం.పోలవరం ప్రాజెక్టునిర్వాసితుల సమస్యలు పరిష్కారంకోసం కూటమిప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని,వారు స్పష్టంచేశారు.రాజధాని నిర్మాణంతోరాష్ట్రం అద్భుతమైన ప్రగతిసాధిస్తుందనిచెప్పారు .రంపచోడవరం, నియోజకవర్గంశాసన సభ్యులురాలు మిరియాల శిరీష దేవి,గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిదని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలఅభివృద్ధి కోసంనిరంతరం శ్రమిస్తున్న శాసన సభ్యురాలను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని,మీచరిత్ర విప్పుతామని హెచ్చరించారు.1లక్షా 15,000/ఇచ్చిన భూములకు 5 ఇస్తానని చెప్పారు ఏది?అని ప్రశ్నించారు.జీ.ఓ,తెచ్చామని చెప్పారు!ఏది అనివిమర్శలు చేశారు.10 లక్షలు ఇస్తా అన్నారు ఏధీ ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.పాత భవనాలకు రంగులువేసి ప్రారంభించిన చరిత్ర అందరికీ తెలుసని వారుగుర్తు చేశారు.కళ్లబొల్లిమాటలతో 5ఏళ్ళు కాలయాపన చేశారు.మీరానీతులు చెప్పేదనివారు ఎద్దేవా చేశారు.అసలు మీరుమాట్లాడేమాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వారు ఆరోపించారు.ఈసమావేశంలో వాణిజ్యవిభాగం నియోజకవర్గ %ఇ% చార్జీ బీరక సూర్య ప్రకాశ్ రావు,ఎస్.టి,సెల్ నాయకులు సవలం రాజేంద్ర ప్రసాద్,యూత్ నాయకులు, ముత్యాల సిద్ధార్థ (సిద్దు)మాజీ సొసైటీ అధ్యక్షులు ముత్యాల చంద్ర శేఖర్,సీనియర్ నాయకులు ముత్యాల రమేష్,కోట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 9న వైరా మండల సిపిఐ మండల మహాసభ

**అయిలూరు శ్రీనివాస్ రెడ్డి స్థూప ఆవిష్కరణ**

**హాజరుకానున్న సిపిఐ నేతలు**



వైరా, నేటిశుభోదయ :వైరా మండల సిపిఐ 17 మహాసభ ఈ నెల 9న వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం సమీపంలో జరగనుంది, అదే రోజు కామ్రేడ్ అయిలూరి శ్రీనివాసరెడ్డి నూతన స్థూపాన్ని సిపిఐ నేతలు ఆవిష్కరణ ఆవిష్కరించనున్నారని సిపిఐ వైరా మండల కార్యదర్శి యమాల గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు బాగాం హెమంత రావు ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాడు రమేష్ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు ఈ మండల మహాసభను విజయవంతం చేయాలని గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి నరసింహ స్వామి హుండీ ఆదాయం 57,59,764



మంగళగిరి నేటి శుభోదయ జూలై 5
మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఎగువ, దిగువ సన్నిధిలతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో హుండీల లెక్కింపు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ కే సునీల్ కుమార్ పర్యవేక్షణలో 3 నెలల్లో హుండీల లెక్కింపు కార్యక్రమం నరసింహ స్వామి దిగువ సన్నిధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఎగువ సన్నిధిలో 25,521, దిగువ సన్నిధిలో 30,57,173, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 87,409, అన్నధానంకు 63,049 చొప్పున మొత్తం 57,59,764 రూపాయల వచ్చాయని ఈఓ సునీల్ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో వచ్చిన ఆదాయం కంటే ప్రస్తుత ఆదాయం 11,95,012 రూపాయిలు గా తెలియజేశారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో సహాయ కమీషనర్ డి. సుభద్ర, కార్యనిర్వాహణాదికారి జగన్నథస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

- సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా



యాడికి జూలై 05 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) సీపీఐ రాష్టసమితి పిలుపుమేరకు యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ కూడలి నుండి ర్యాలీగా బయలుదేరి శనివారం విద్యుత్ కార్యాలయం ఎదుట బైఠాయించి సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ సీపీఐమండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వవిధానాలను తీసుకోస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలనుమరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమిప్రభుత్వము ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ విని యోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పం దాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబా టు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి , రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ సిపిఐ సీనియర్ నాయకులు ఎల్ఎన్టి నబి రసూల్,, రమణయ్య సిపిఎం మండల కార్యదర్శి బషీర్ సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్ సిపిఐ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు...

# కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం



ఏన్కూర్, నేటి శుభోదయం:ఈనెల 9న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయా లని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం ఆఫీస్ ఏన్కూర్ నందు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు లలో భాగంగా బొంతు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ.... మోడీ పాలనలో గత 10 ఏండ్లుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారన్నారు .8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు పనికి భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారని అన్నారు. యూనియన్లు పెట్టుకునే హక్కులను నిరాకరిస్తున్నారని కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతన ఇవ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను న్యాయ స్థానాల తీర్పులను బుట్ట దాఖలు చేస్తున్నారని వారు విమర్శించారు .కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత ఉపాధి ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి ఆయన అన్నారు. ఆర్థిక అసమానతలు తీవ్రమైతున్నాయన్నారు. ఉపాధి కల్పన స్తంభించి నిరుద్యోగం పెరిగిందని సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుపడుతుందని అన్నారు. సంపద 49 శాతానికి పైగా ఒక శాతం సంపన్నుల పరమైందని తెలిపారు. ఒక్క సంవత్సరంలోనే శతకోటీశ్వరుల సంఖ్య 102 మంది నుండి 166 మందికి పెరిగిందన్నారు. దీనికి భిన్నంగా 23 కోట్ల మంది ప్రజలు ఆకలి దారిద్రంలోకి దిగజారానే అన్నారు. కార్మిక వర్గంతో పాటు రైతు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు సైతం దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భానోత్ బాలాజీ, దొంతబోయిన నాగేశ్వరరావు, ఎర్ర శ్రీనివాస,దుగ్గి కృష్ణ పాల్గొన్నారు.

# యువ వైద్యులపై పోలీసుల దాడి అత్యంత దారుణం- ఇంచార్జి దద్దాల



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకోనివచ్చిన విద్యార్థుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ పి ఆర్ నెంబర్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వైయస్ఆర్సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు.దీనిపై యువ డాక్టర్లు ప్రభుత్వాన్ని వేడుకున్నా ఫలితం లేదని,పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద శాంతియుతంగా న్యాయపరమైన డిమాండ్స్ తో నిరసన తెలుపుతున్న యువ డాక్టర్ల పై చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించడం అత్య ంత దారుణమని ఇంచార్జి దద్దాల నారాయణ మండిపడ్డారు.విద్యార్థులపై భౌతిక దాడులు చేయడం అన్యాయమని,విదేశాల్లో చదువుతున్న మెడికల్ గ్రాడ్యుయేట్ విషయంలో ప్రభుత్వం కిరాతకంగా వ్యవహరిస్తుందని,అన్ని అర్హతలు ఉన్న వారికి పిఆర్ నెంబరు ఇస్తే తప్పేంటి, విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మహిళా వైద్య విద్యార్థులను పోలీసులు జుట్టు పట్టి లాగి అతి దారుణంగా రోడ్డుపై ఈడ్చుకెళ్లడం కాలితో తన్నటం లాంటివి చేయడం దారుణ మని అన్నారు..దీనిపై వైద్య శాఖ మంత్రి వెంటనే స్పందించి వైద్య విద్యార్థులకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు..వైద్య విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని,ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# రోటరీ సేవలు ప్రపంచవ్యాప్తంగా చేపట్టాలి

- 2024-25 సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా రోటరీ క్లబ్ చేసిన సేవలు అభినందించ దగ్గ విషయం
- డిస్టిక్ గవర్నర్ ఎలక్ట్ నామిని హరి హర ప్రసాద్





ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ లో 2024-25 రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ నల్లమోతు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోటరీ అవార్డ్స్ పోగ్రానికి ముఖ్యఅతిథిలుగా డిస్టిక్ గవర్నర్ ఎలక్ట్ నామిని హరి హర ప్రసాద్ , అసిస్టెంట్ గవర్నర్ శ్రీమహాలక్ష్మి , డిస్టిక్ సెక్రటరీ వైద్యనాథ్ లు పాల్గొని మాట్లాడారు . 2024-25 సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు . ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలు ప్రజలకు ఉపయోగపడేలా ఎన్నో సేవ కార్యక్రమాలు ముందు ముందు చేస్తుందని అన్నారు . గవర్నర్ నామిని ముళ్ళపూడి హరి హర ప్రసాద్ చేతుల మీదుగా క్లబ్ 2024 - 25 సంవత్సరంలో చేసిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఉత్తమ క్లబ్ అవార్డు ఉత్తమ అధ్యక్షులు ఎన్ రవీందర్ నాథ్‌కు , గత సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించినందుకు పసుమర్తి రంగారావు కు లైఫ్ టైం ఎచ్చి వ్మెంట్ అవార్డును ఇవ్వడమైనది. వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించారు . 2024-25 రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ కు సంపూర్ణ మద్దతుగా తమ సేవలను అందించినందుకు ప్రతి ఒక్క సభ్యుడకు వ్యక్తిగత అవార్డులు ఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు , అధ్యక్షులు వల్లభనేని రామారావు , గత సంవత్సరం అధ్యక్షులు ఎన్రవీంద్రనాథ్, కార్యదర్శి హరిశ్రీనివాస్,సుధాకర్, పినాగేశ్వరావు ,పిరంగారావు , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోసం జూలై 9న దేశం బంద్

- ఉపాధి హామీ హామీ చట్ట రక్షణ కోసం 9న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ పుష్ప పిలుపు



ఇబ్రహీంపట్నం జూలై 5 (నేటి శుభోదయ) యాచారం మండల పరిధిలోని మొగుళ్ళ వంపు ఉపాధి హామీ కూలీలతో కలిసి సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య నాయకులు పుష్ప మాట్లాడుతూ ఎర్ర జండా పోరాటంతో గ్రామీణ పేదల కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టం. కరువులో పేదల కడుపులు నింపుతుంది అన్ని వర్గాలకు పేదలకు అండగా వున్నా చట్టాన్ని కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఓర్వలేక ఎలాగైనా ఉపాధి హామీ చట్టాన్ని తీసి వేయాలని కుట్రతో అనేక మార్పులు చేసింది బడ్జెట్ 2లక్షల 5 వేల కోట్లనుండి కేవలం 86 వేల కోట్లకు తగ్గించింది సకాలంలో డబ్బులు రావడంలేదు పేస్లిప్పులు ఇవ్వడం లేదు 2పుటలు పోటోలు దింపాలని వచ్చింది పనులు తగ్గించడం జరిగింది. పలితంగా అం దరికి పని చెప్పే పరిస్థితి లేకుండా పోయింది గతంలో కూలీలకు ఆసరాగా వున్నా అవకాశాలు తీసివేయడం (ప్రయాణ చార్జీలు గడ్డపార మొన డబ్బులు వాటర్ బిల్లులు )తదితర ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ చట్టానికి ఇటీవల మరో దెబ్బ బిజెపి వేసింది. తొలి 6నెలల్లో 60'/.షాతం మించి నిధులు ఖర్చు చెయ్య వద్దు అని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సర్కులర్ జారీ చేసింది. ఈ కూలీలకు పిలుపునివ్వడం జరిగింది కార్యక్రమంలో మంజుల తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు,మాజీ మంత్రి కొడాలి నాని



గుడివాడ, జులై 5(అజయ్ నారగాని -నేటి శుభోదయ ) ముందస్తు బెయిల్ లో భాగంగా,కోర్టు షరతుల మేరకు వన్ టౌన్ స్టేషన్లో కొడాలి నాని సంతకాలు చేశారు. ఇంటి వద్ద నుండి స్టేషన్ కు వచ్చి సంతకాలు చేసిన కొడాలి నాని.ఓ కేసులో కొడాలి నానికు గుడి వాడ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం విధితమే. సంతకాలు చేసిన అనంతరం స్వగృహానికి తిరిగి వెళ్లారు. ఇంట్లో పార్టీ నాయకులతో పలు అంశాలపై చర్చించారు. ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని కొడాలి నానితో సెల్ఫీలు దిగుతూ, తమ అభిమానాన్ని పార్టీ శ్రేణులు, అభిమానులు చాటుకున్నారు.


## ఇబ్రహీంపట్నం సేసన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్



- వెధిరే వేణు గోపాల్ రెడ్డి కి ఘనంగా సన్మానం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాదరగొని జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఇబ్రహీంపట్నం జూలై 5 ( నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం సే సన్స్ కోర్టు 15వ అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్ ఏపిపిగా నియమితులు అయిన వెదిరే వేణు గోపాల్.ె ంి ఒడ్డి నివాసానికివెళ్లి.శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు ాావాలిబుగ్గరాములు.ముదిరాజ్ మంచాలవ్యవసాయ సహకార. బ్యాంక్ మాజీ చైర్మన్ మొద్దుసికిందర్. రెడ్డి కాంగ్రెస్ పార్టీ.సీనియర్ నాయకులు పంబాలబుగ్గ రాములు దండు హన్మంత్రెడ్డి, మాధగోని జంగయ్య గౌడ్, మైనార్టీ నాయకుడు యండి అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జెన్కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ను కలిసిన అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర నాయకులు



చేవేళ్ల నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతి నిధి జులై 05: తెలంగాణా రాష్ట్ర జెన్కో డైరెక్టర్ గా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ ను నగరంలో ఉన్న జెన్కో కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల భోకే తో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మా రావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణా,జోసెఫ్ కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి
- రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి
- ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ : రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయ చిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం, గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు. అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గలమైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని, టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గా, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్త మిత్రులు కొడాలి నాని వల్లభనేని వంశీ పేర్ని నానిల ఆత్మీయ కలయిక

- పేర్ని నాని మాటలకు కడుపుబ్బా నవ్వుకున్న వైసిపి నాయకులు
- బెయిల్ పై విడుదలైన తర్వాత ప్రాణ స్నేహితుడు వంశీని కలిసినమాజీ మంత్రి కొడాలి నాని
- పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడుకున్న మిత్రులు
- వివిధ కేసుల్లో బెయిల్ పై విడుదలైనవంశీ సన్నిహితులతో మాట్లాడిన కొడాలి నాని
- కీలక నేతల భేటీతో కృష్ణా జిల్లా వైసిపి శ్రేణుల్లో నెలకొన్న నూతనోత్సాహం

గుడివాడ, జులై 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర రాజకీయాల్లో ఆప్త మిత్రులుగా పేరొందిన మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ శనివారం ఉంగుటూరు మండలం తెలప్రోలు శనివారం సాయంత్రం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు నాయకులు ఆప్యాయంగా మాట్లాడుకుంటూ, జోకులు వేసుకుంటూ సరదాగా గడిపారు.వివిధ కేసుల్లో వంశీ బెయిల్ పై విడుదలైన తర్వాత మాజీ మంత్రి కొడాలి నాని తొలిసారి కలుసుకున్నారు. ముగ్గురు నాయకులు సుదీర్ఘంగా పలు అంశాలపై మాట్లాడుకున్నారు. పేర్ని నాని వేసిన జోకులకు అక్కడ ఉన్న నాయకులు కడుపుబ్బా నవ్వుకున్నారు. రాజకీయాల్లో లెజెండ్స్ అయినా ముగ్గురు నేతల భేటీతో కృష్ణాజిల్లా వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా వివిధ కేసుల్లో అక్రమ అరెస్టు అయ్యి బెయిల్ పై విడుదలైన వంశీ సన్నిహితులను కొడాలి నాని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షులు మెరుగు మాల కాళీ, నందివాడ మండలం ఎంపీపీ పెయ్యల ఆదాం, గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా హర్ష, సింహాద్రి రాంబాబు, చుండూరు శేఖర్, కందుల నాగరాజు, పుల్లేటికుర్తి కృష్ణా రావు, పాలడుగు రాంప్రసాద్, యార్లగడ్డ సత్య భూషణ్, కసుకుర్తి బాబ్జి, గన్నవరం, కృష్ణా జిల్లాకు చెందిన పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై అధిక దిష్టి సారించి సత్వరమే పరిష్కరించాలి






- కనిగిరి సబ్ - డివిజన్లోని పలు పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఐ.పి.యస్
- సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి
- నేరాలు కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలి
- ఏ ఆర్ దామోదర్ ప్రకాశం జిల్లా ఎస్పీ




నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి సబ్ - డివిజన్ పరిధిలోని పామూరు, చంద్రశేఖర్ పురం మరియు వెలిగండ్ల పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు, పలు రికార్డ్స్, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సంఘటనలపై, ప్రజా పిర్యాదు వేగంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ /కళాశాలల్లో అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టాలు, గురించి, అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలు అత్యాశకు పోవద్దు సైబర్ మోసాల బారిన పడుద్దు, ఎది ఊరికే రాదు అని గ్రహించాలి, అపరిచితులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగిన, బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ పథకాలు అంటూ ఆశ చూపితే సైబర్ మోసగాడు అని గుర్తించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రయాణ సమయంలో జాగ్రతగా ఉండాలి మద్యం మత్తులో వాహనాలు నదపవద్దు, నిర్లక్ష్యంగా ఉండవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు, వాహనదారులు వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పాటించాలని కోరారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ వెంట నిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ బీమా నాయక్ మరియు సిబ్బంది ఉన్నారు.

## యూరియా విక్రయాలను ఆపేస్తామని ప్రకటించిన డీలర్ల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేయాలి కొల్లు వెంకటేశ్వరరావు



కోదాడ, నేటి శుభోదయ : యూరియా విక్రయాలు లాభసాటిగా లేవన్న సాకుతో అమ్మకాలను నిలిపి వేస్తామని ప్రకటించిన డీలర్ల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శనివారం కోదాడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ, మునగాల మండలాల పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాల్లో ఈ నెల 14వ తేదీ తరువాత యూరియా అమ్మకాలను నిలిపివేయాలని తీర్మానించినట్లు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ పేరిట అన్ని దినపత్రికల్లో వార్త వచ్చినట్లు తెలిపారు. యూరియా అమ్మితే నష్టం వస్తున్నందున ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అసోసియేషన్ ప్రకటించిందని చెప్పారు. డీలర్లు తమకు ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాల్సింది పోయి ఏకపక్షంగా యూరియా అమ్మకాలనే నిలిపేస్తామని ప్రకటించడం ప్రభుత్వాన్ని, రైతాంగాన్ని బ్లాక్ మెయిల్ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఓపక్క సరిపోను యూరియా నిల్వలు లేవని వ్యవసాయశాఖమంత్రి, మరోపక్క యూరియా అమ్మేది లేదని డీలర్లు ప్రకటించడం చూస్తుంటే వీరికి రైతాంగం అంటే ఎంత చులకన భావం ఉన్నదో ఇట్టే అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. కుక్క కాటుకి చెప్పు దెబ్బలా ఈనెల 14 తరువాత యూరియా స్టాక్ పెట్టని, విక్రయించని వ్యాపారుల డీలర్ షిప్ లను తక్షణమే రద్దు చేసి, రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

## పేదరికం లేని సమాజమే పి4 లక్ష్యం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**నియోజకవర్గంలో పి4 అమలుపై. అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాములి**

**బంగారు కుటుంబాలకు ప్రయోజనం చేకూరే ప్రాజెక్టుల రూపకల్పనపై....అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**సమష్టిగా పీ-4 లక్ష్యసాధనకు కృషి**



గుడివాడ జులై 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సీఎం చంద్రబాబు పీ4ను అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బంగారు కుటుంబాలకు ప్రయోజనం చేకూరే ప్రాజెక్టుల రూపకల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలనీ సూచించారు.గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో గుడివాడ నియోజకవర్గంలో పి4 అమలుపై అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తించిన బంగారు కుటుంబాల ఆర్థిక ప్రగతికి తీసుకోవలసిన చర్యలపై అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. ఎవరు కూడా మొక్కుబడిగా పని చేయవద్దని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా సమిష్టిగా పనిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పీ-4 కార్యక్రమం కేవలం దాతృత్వ కార్యక్రమే కాదని,గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాలన్నారు. ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకుని,ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్య సాధనకు సమష్టిగా కృషి చేయాల'ని పేర్కొన్నారు.ప్రజా సంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్ట్ ల రూపకల్పన చేయాలన్నారు. ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఏలాంటి ప్రభావం చూపబోదన్నారు. సర్వేద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్ధ వంతమైన ప్రణాళికలు రూపొందించేలా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహులు, ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, కమిషనర్ మనోహర్, ఎంపీడీవోలు విష్ణుప్రసాద్, ఎండి ఇమ్రాన్, మల్లీశ్వరి,స్టాటిస్టికల్ ఆఫీసర్లు ఆనంద్ కుమార్, దీప్తి, పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను చెల్లించాలి

## పిడిఎస్‌యూ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 5(నేటి శుభోదయ) రాష్ట్ర వ్యాప్తంగా 210 కోట్లకు పైగా పేరుకుపోయిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం పెండింగ్ బకాయిలను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ఎస్సీ విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కూల్సో స్కీమ్ లో గత మూడు సంవత్సరాలుగా నిధులను కేటాయించడం లేదని, దీనివలన ఈ విద్యా సంవత్సరం విద్యార్థులే పుస్తకాలు యూనిఫామ్ లు కొనుక్కుంటున్నారని,బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ పాఠశాలలు మేము నిర్వహించలేము అని చేతులెత్తేస్తున్నారని అన్నారు.పేదల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విద్యార్థులు చదువుకునే స్కీమ్ కి నిధులు కేటాయించకపోవటం వారిపై ఆర్థిక భారమేనని అన్నారు.పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర నాయకులు నిఖిల్,దేవిక,సాయికిరణ్,దుర్గాప్రసాద్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన 5 రోజుల అకౌంటింగ్ సర్టిఫికేట్ కోర్సు తరగతులు

ఖమ్మం, నేటి శుభోదయ :ప్రపంచంలో అన్ని రంగాలు అకౌంటింగ్ తో ముడిపడియున్నాయని, యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలోని ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "ట్యాలీ విత్ జి.యస్.టి." శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్ కు దీటుగా అకౌంటింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ట్యాలీ వంటి సాఫ్ట్ వేర్ పై అవగాహన కలిగి ఉండటం ప్రతి మేనేజ్మెంట్ విద్యార్థికి అవసరమని తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు అకౌంట్స్ పై ఆసక్తిని పెంపొందించాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్ వేర్ పై ల్యాబ్లో శిక్షణ అందించడం ద్వారా లెడ్జర్స్ ఎంట్రీ, కొత్త కంపెనీల అకౌంట్ల తయారిల పై ప్రాక్టికల్స్ తో అనుభవం సాధించారని తెలిపారు.జి.యస్.టి. వల్ల ఆర్థిక రంగంలో ఎన్నో మార్పులు సంభవించాయని మేనేజ్మెంట్ విద్యార్థులుగా మారిన అకౌంటింగ్ విధానాలపై అవగాహన తప్పని సరి అని, ఇటువంటి శిక్షణలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. చివరి రోజు విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్ ద్వారా సర్టిఫికేట్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ టి. రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, ఎం.బి.ఎ. విభాగ అధిపతి డాక్టర్ పి. రామకృష్ణ, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీకాం లో ఆర్జేసి విద్యార్థి కి ఖమ్మం ఫస్ట్

ఖమ్మం , నేటి శుభోదయ :కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థి మానస ప్రతిభ కనబరిచి 8.62 సీజీపీఏ పాయింట్లతో బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్దులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. గతం లో కూడా బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు తెలిపారు.దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం మానస ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

# భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షుడును కలిసిన నెల్లూరి

## రామచంద్రరావును సన్మానించిన జిల్లా నేతలు

## జిల్లాలో పార్టీ బలోపేతంపై సూచనలు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ :తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు శనివారం హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తిని పెంచడం, గ్రామీణ స్థాయిలో పార్టీకి మరింత ఆదరణను సంపాదించడం, యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే అంశాలపై ఇద్దరు నేతలు మంతనాలు జరిపారు.నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత చొరవగా, ప్రజలకు చేరువ అయ్యే విధంగా నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా బీజేపీ కూడా అదే దిశగా కృషి చేస్తుందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమావేశం సందర్భంగా నాయకులు పార్టీ ఐక్యత, గడ్డపై బలపడే అంశాలను చర్చించినట్టు సమాచారం. పార్టీ లోపల విభేదాలు ఉండకూడదని, నూతన శక్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు సూచించారు. పార్టీలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కార్యకర్తలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి మరింత బలం చేకూర్చేందుకు కార్యాచరణ రూపకల్పన చేసేందుకు రాష్ట్ర నేతలతో సమన్వయం కొనసాగుతుందని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , సన్నే ఉదయ ప్రతాప్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు.

# కక్షి దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం








## ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో

## మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

ఖమ్మం, నేటి శుభోదయ : కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకంగా ఉండాలని హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ బి . చంద్రకుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. మధిర లోని రీక్రియేషన్ క్లబ్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐ ఏ ఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్, ప్రొఫెషనల్ ఎథిక్స్ అను అంశాలపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ప్రధానంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని దానికంటే క్లైంట్ ముఖం మీద కనపడే సంతృప్తే 10 రెట్ల ఫీజు తో సమానమన్నారు. ప్రస్తుతం న్యాయం కాస్లీ గా మారిందని సామాన్యుడు సుప్రీంకోర్టు మెట్లెక్కే పరిస్థితి లేదన్నారు. ప్రజాస్వామ్యంలో శాసన సభ, న్యాయవ్యవస్థ ,కార్యనిర్వహక శాఖలలో ఎవరి పాత్ర వారికే ఉంటుందని ఒకరి పాత్రలోకి మరొకరు చొచ్చుకపోకూడదు అన్నారు. శాసన సభ లో ఆమోదం పొంది వచ్చే చట్టాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని లేని యెడల ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నా. రాజ్యాంగంలో సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు పుల్లంగించినప్పుడు న్యాయ వ్యవస్థ కచ్చితంగా న్యాయ సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ యొక్క రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా భారతదేశంలోని ప్రజలు కోర్టులపై నమ్మకాన్ని పోగొట్టుకోలేదని కొన్ని సందర్భాలలో నిరూపన అయిందన్నారు. ఎప్పుడైతే శాసన కార్యనిర్వాహక శాఖలు న్యాయవ్యవస్థలోకి చొచ్చుక వచ్చి ప్రభావితం చేయాలని చూస్తాయో అప్పుడు ఆ మూడిటి మధ్య ఉన్న సంబంధం తెగిపోతుందన్నారు. న్యాయ వ్యవస్థకు విలువలకు విడదీయరాని బంధం ఉందని నిజాయితీ ,విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తులను న్యాయవ్యవస్థ నెత్తిన పెట్టు కు ందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంతో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయవిద్యను చదవటానికి ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవృత్తిలోకి వస్తే అంత త్వరగా కేసులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు, విలువలు క్రమేణ దూరమవుతున్న ఈ రోజుల్లో న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు . వివాహ బంధాలను తెలుగింపులు అంశాలు కోర్టులో కేసులు ఎక్కువ ఉండటం దేశానికి మంచిది కాదన్నారు. తద్వారా వివాహ వ్యవస్థ నాశనమై భారతదేశ సారూప్యత దెబ్బతింటుందన్నారు. న్యాయవాదులకు ప్రజాసంధాలు అవసరమన్నారు. సమాజ అభివృద్ధికి చట్టం తోడ్పడుతుందని న్యాయవాదులు బంధుమిత్రులతో సత్సంబంధాలు కొనసాగించాలని, పేదల నివసించే ప్రాంతాలకు వెళ్లి వారికి న్యాయ పరిజ్ఞానాన్ని కల్పించాలని, కార్మికులకు వారి హక్కుల గురించి తెలియజేయాలన్నారు. కాస్ ఎగ్జామినేషన్ గురించి మాట్లాడుతూ డిఫెన్స్ లాయర్ ఒక పరిశోధకుడిగా న్యాయపరమైన అన్ని విషయాలు తెలిసి ఉండేలా కేసులను అధ్యయనం చేయాలన్నారు. కేసుల పరిష్కారానికి రాజీనే సరైన మార్గం అన్నారు. తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తీసుకురావాల్సిందేనన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, బార్ కౌన్సిల్ పై ఉందన్నారు. వృత్తిలో న్యాయవాదుల మెలుకులు తెలపటానికి, నైపుణ్యతను పెంచడానికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. న్యాయవాదుల హక్కుల కొరకు కౌన్సిల్లో ప్రస్తావిస్తామన్నారు.

సీనియర్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా మారిన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత - 2023, భారతీయ న్యాయ సంహిత - 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం - 2023 చట్టాల వలన



నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదన్నారు. ఈ చట్టాలు పోలీసులకు ఎక్కువగా ఉపయోగపడే అవకాశాలున్నాయన్నారు. పోలీసులు ఒకవేళ మరో దృష్టి కోణంతో ఆలోచిస్తే సామాన్యుడికి ఈ చట్టాల వల్ల నష్టం చేకూరుస్తుంది అన్నారు. టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎలక్ట్రానిక్ సాక్షాలను కూడా ప్రధాన సాక్షాలుగా గుర్తించే కారణంగా నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరన్నారు . శిక్షణా తరగతులకు ప్రారంభానికి ముందు మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వేముల దీప్తిని ఐ ఏ ఎల్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఉదయ భాస్కర్, సహాయ కార్యదర్శి పి. పట్టాభి, సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరావు ,ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ లతీఫ్ ఓరుగంటి శేషగిరిరావు,కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భాగం మాధవరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పారుపల్లి అమర్ చంద్, రాష్ట్ర నాయకులు కోటం రాజు, మునిగడప వెంకటేశ్వర్లు ఖమ్మం బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శాంత కుమారి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు తెల్లప్రోలు వెంకటరావు,కావూరి రమేష్, షేక్ ఇమావళి,నెల్లూరి రవికుమార్, గంధం శ్రీనివాసరావు మహిళా కార్యదర్శిలు షేక్ నస్రీన్,అరుణ, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోజెండ్ల పుల్లారావు, జింకల రమేష్, ఐఏఎల్ ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఈ . సతీష్, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఉప్పిశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి



- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఇందిరమ్మ ఇళ్లు,వన మహోత్సవం పురోగతిపై సమీక్ష
- సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై దిశా నిర్దేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 5(నేటి శుభోదయ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ,నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు,వన మహోత్సవం,సీజనల్ వ్యాధులు,నివేశన స్థలాల క్రమబద్ధీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు,ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు,ఐకేపీ ఏ.పీ.ఎంలు,పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు.ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు,క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్దిదారులకు ఐకేపీ,మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ,మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇళ్ళ మంజూరీ పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని,క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.కాగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున,తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో,ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందుబాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూడాలన్నారు.అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని,పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని,మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియ,డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే,సత్వరమే స్పందించి పరిసర ఇళ్ళలో ఫాగింగ్,పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.ప్రతీచోట ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు.పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని,అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా,పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు.గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ,వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కగా చేపడుతూ,గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేలా,ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు,తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ,వన మహోత్సవం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, విద్యార్థులను,అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, పండుగ వాతావరణంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.కాగా ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ,నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్,డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంగోత్రి వరకు ద్విచక్రయాత్ర

## నందిపేట్ యువకుల తీర్థయాత్ర

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 5(నేటి శుభోదయ)(నందిపేట్) నందిపేట్ గ్రామానికి చెందిన యువకులు ఎ.దేవీదాస్,చింత నవనీత్‌లు ద్విచక్ర వాహనంపై విస్తృత తీర్థయాత్రకు పయనమయ్యారు.గత సోమవారం నందిపేట్ నుంచి బస్కోడా వరకు 630 కిలోమీటర్లు,రెండో రోజు బృందావన్ వరకు 625 కిలోమీటర్లు దూరం ప్రయాణించారు.మూడో రోజు బృందావన్‌లో శ్రీకృష్ణకు సంబంధించిన 6 ప్రధాన ఆల యాలు,4 ధామ్‌లను దర్శించి, సాయంత్రం మోరాదాబాద్ చేరుకుని విశ్రాంతి తీసుకు న్నారు.నాల్గో రోజు హరిద్వార్‌లో గంగా హారతి, రిషికేశ్‌లో త్రివేణీ సంగమాన్ని దర్శించి రాత్రికి నౌగాన్ చేరారు.ఐదవ రోజు వరకు 340 కిలోమీటర్లు ప్రయాణించి గంగోత్రి చేరుకుని గది ఏర్పాటు చేసుకున్నారు.ఈ పుణ్యయాత్రలో ప్రతి రోజు ఒక్కసారి భోజనం,ఒక్కసారే టీఫిన్ తో సరిపెట్టుకుంటూ, ప్రతి రోజు కొత్త అనుభూతులను ఆస్వాదిస్తూ ఆత్మానందంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు 2165 కిలోమీటర్లు ప్రయాణం సాగించడం జరిగింది అన్నారు.

# మరమ్మతులు,కనీస వసతుల కల్పనకు 3 కోట్ల 23 లక్షలు మంజూరు

## జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 5(నేటి శుభోదయ) నిజామాబాద్ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులు, మంచినీటి వసతి,కరెంటు రిపేర్లు,ఇతర కనీస వసతుల నిమిత్తం 3 కోట్ల 23 లక్షల ఒక వెయ్యి రూపాయలను రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య మంజూరు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 30 లక్షలు, నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలకు 56 లక్షలు,డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 14 లక్షలు,మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షలు,మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 26 లక్షల 35వేలు,వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 లక్షల 50 వేలు,బోధన్ మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షల 70 వేలు,ఆర్మూర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 16 లక్షలు, ఆర్మూర్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షలు,భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 18 లక్షలు,ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9 లక్షలు,బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 33 లక్షల 5 వేలు,ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25 లక్షలు,కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 30 లక్షల 50 వేలు మంజూరు అయినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.ఇంటర్ విద్య బలోపేతం కోసం కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు మంచినీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, కళాశాలలకు సున్నం



వేయడం,ఇతర చిన్న చిన్న మరమ్మతులు,ఫర్నిచర్, విద్యార్థులకు బెంచీలు,బ్లాక్ బోర్డుల నిర్మాణానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

యాడికి జూలై 05 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో శనివారం కుటుంబ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినసందర్భంగ్గా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు . ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. కాలనీలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని సమాచారం తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారి వివరాలను నమోదు చేసుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో ముఖ్యంగా డ్రెయిన్, మంచినీటి సమస్యలు స్థానికులు తెలుపగా వెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి మొదటగా యాడికిలో నిర్వహించడం ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్ ,నాగ ముని రెడ్డి , రవి కుమార్ రెడ్డి, బొట్టు శేఖర్, మధురాజు, వెలిగండ్ల ఆదినారాయణ, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, నరసింహ చౌదరి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...